Title Ref. No. 1368574

NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 10 / సంచిక : 2 / సెప్టెంబర్ - 2022 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం



# అందం పై ఆసక్తా.... మగువలకో మహత్తర వార్త !

## అందానికి - ఆరోగ్యానికి - ఆలంబనగా

**అందం... పలికేందుకు చిన్న పదమే అయినా... ప్రస్తుతం దీని విలువ అపారం. 12 సం॥ల వయస్సు నుండి 50 సం॥ల వయస్సు వరకు అందరూ మరీ ముఖ్యంగా మహిళలు అందంగా కనిపించాలని కోరుకుంటారు. అయితే ఇందుకోసం అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ అందులో భాగంగా కొంతమంది రకరకాల ప్రయోగాలతో ఇతర దుష్ప్రభావాలకు లోనవుతుంటారు. ఇలా దుష్ప్రభావాలకు గురయినవారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ సమస్య నుంచి గట్టేక్కేందుకు మగువలకో మహత్తర వార్తను అందిస్తున్నట్లు నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు తెలిపారు.**

**డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి,**
**మెడికల్ సూపరింటెండెంట్, నారాయణ హాస్పిటల్**


ఎండోక్రైనాలజి, గైనకాలజి, డెర్మటాలజిస్టలతో కూడిన నిపుణుల బృందాన్ని ఏర్పాటుచేసి వారి పర్యవేక్షణలో అవాంఛిత రోమాలు, శిరోజాలు రాలడం, మంగు, పిగ్మంటేషన్, ఇతర మచ్చలు వంటి సమస్యలను నివారించడమే కాకుండా అసలు ఈ సమస్య ఎందుకు వస్తుంది, ఎలా వస్తుంది, హార్మోన్ల లోపమా లేదా మరేఇతర శారీరక సమస్య అనేది తెలుసుకునేందుకు ఒక ప్రత్యేకమైన ప్యాకేజీని ఈ నెల 23వ తేది నుండి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. సౌందర్యాన్ని కోరుకునే మహిళల కోసం మొట్టమొదటిసారిగా నారాయణ హాస్పిటల్‌లో ఎండోక్రైనాలజి, గైనకాలజి, డెర్మటాలజిస్టలతో కూడిన నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో సరికొత్త సేవలతో మీ ముందుకు రావడం జరిగింది. ఈ ప్యాకేజీ ద్వారా ఎండోక్రైనాలజి, గైనకాలజి, డెర్మటాలజిస్టల కన్సల్టేషన్ తోపాటు థైరాయిడ్ పరీక్ష (TSH), కంప్లీట్ హిమోగ్రామ్ మరియు Fbs పరీక్షలు ఉచితంగా అందించడం జరుగుతుంది. అంతేకాకుండా పై నిపుణులు సూచించిన పరీక్షలపై గానీ, డెర్మటాలజిస్టలు చేసే చికిత్సల పై గానీ 50% రాయితీ ఇవ్వడం జరుగుతుంది. కావున ఈ సేవలను వినియోగించుకోవలసినదిగా కోరుతున్నాం.



ఈ సందర్భంగా డెర్మటాలజిస్ట్ డా॥ షేక్ షబానా గారు మాట్లాడుతూ అనేక రకాల డెర్మటాలజీ మరియు కాస్మటాలజీ సేవల కోసం మా వద్దకు వచ్చే వారిలో ఎక్కువ శాతం ఇతర సమస్యల ద్వారా అవాంఛిత రోమాలు, శిరోజాలు రాలడం, మంగు, మచ్చలు రావడం అధిక శాతం చూస్తున్నాం. అయితే ఈ సమస్యల యొక్క మూలాలను తెలుసుకుని వైద్య




చికిత్సలు చేయించుకుంటే అందంగా కనిపించడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉండొచ్చని డా॥ షేక్ షబానా గారు తెలిపారు. నారాయణ హాస్పిటల్ డెర్మటాలజీ మరియు కాస్మటాలజీ విభాగంలో అన్ని రకాల కాస్మటాలజీ చికిత్సలతోపాటు నిష్ణాతులైన వైద్య బృందం అందుబాటులో ఉండడం మరియు హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రత్యేక ప్యాకేజీ ద్వారా 50% రాయితీ ఇవ్వడం అభినందనీయం. అందం పై అవగాహన కోనవే ఈ యొక్క కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డా॥ షేక్ షబానా గారు తెలియజేశారు.



నారాయణ హాస్పిటల్ **గైనకాలజిస్ట్ డా॥ ఎమ్. శ్వేత గారు** మాట్లాడుతూ యువతుల్లో గానీ, మెనోపాజ్ దశలో ఉన్నవారు గానీ, తమకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు గైనకాలజిస్టలను సంప్రదించి వైద్య చికిత్సలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడమే కాకుండా హార్మోన్ల సమతుల్యతను కూడా కాపాడుకోవచ్చు. ఒక గొప్ప పథకాన్ని స్త్రీల కోసం నారాయణ హాస్పిటల్ అందుబాటులోకి తీసుకురావడం హర్షణీయం.

నారాయణ హాస్పిటల్ ఎండోక్రైనాలజిస్ట్ **డా॥ టి. సునంద గారు** మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో అందం అనేది ఒక ఆభరణం దానిని సంరక్షించుకోవడంలో చేసే చిన్నచిన్న పొరపాట్లే పెద్ద సమస్యగా మారుతున్నాయి. వైద్య పరంగా హార్మోన్ల హెచ్చుతగ్గుల వలన స్త్రీలలో అనేక రకాల శారీరక మార్పులు ఊబకాయం, థైరాయిడ్, మధుమేహం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. వీటికి ఆదిలోనే ఎండోక్రైనాలజిస్టల పర్యవేక్షణలో చికిత్సలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యమే కాదు అందాన్ని కూడా కాపాడుకోవచ్చు. హార్మోన్ల పరీక్షలు ఎంతో ఖరీదైనవే అయినా ఈరోజు హాస్పిటల్ యాజమాన్యం మహిళలకు ప్రత్యేక గుర్తింపునిచ్చి 50% వరకూ రాయితీ వైద్య చికిత్సలు అందించడం అనేది మహిళలకు గొప్ప వరంగా భావించాలి, డెర్మటాలజీ మరియు కాస్మటాలజిస్టల వద్దకు వెళ్లే ముందు ఒకసారి ఎండోక్రైనాలజిస్ట్‌ను మరియు గైనకాలజిస్ట్‌ను సంప్రదించిన తరువాతే కాస్మటాలజీ చికిత్సలు పొందితే గొప్ప ఉపయోగకరంగా ఉంటుందని డా॥ టి. సునంద గారు తెలియజేశారు.



ఈ సమావేశంలో పాల్గొన్న AGM Ch.భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ విలువలతో కూడిన వైద్యం అందించడంలోనూ, విలువైన వైద్యం అందించడంలోనూ నారాయణ హాస్పిటల్ ఎప్పుడూ ముందుంటుంది. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా డెర్మటాలజీ, గైనకాలజీ, ఎండోక్రైనాలజిస్టలతో కూడిన ఒక ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తీసుకురావడం చరిత్రలోనే ప్రథమం. ఈ ప్రత్యేక వైద్య సేవలు సెప్టెంబర్ 23వ తేది నుండి అందుబాటులో ఉంటాయని, ఈ ప్రత్యేక సేవలు పొందగోరు వారు ముందుగా అపాయింట్‌మెంట్ మరియు ఇతర వివరముల కొరకు 7331170063 ఫోన్ నంబర్‌ను సంప్రదించవలెనని తెలిపారు.



# "పెయిన్ క్లినిక్" సేవలతో నొప్పి నుండి ఉపశమనం

నారాయణ హాస్పిటల్ నందు గత సంవత్సర కాలంగా సేవలందిస్తున్న 'పెయిన్ క్లినిక్' కు విశేష స్పందన లభిస్తున్నది. మెట్రోపాలిటన్ నగరాలలో మరియు కార్పొరేట్ హాస్పిటల్స్‌కే పరిమితమైన ఈ 'పెయిన్ క్లినిక్'ను నారాయణ హాస్పిటల్‌లోని అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వివిధ రకముల నొప్పులకు చికిత్స ఈ 'పెయిన్ క్లినిక్' లో లభిస్తుంది.

### నడుము నొప్పి :

ప్రధానంగా నడుమునొప్పి, వెన్నెముక దగ్గర డిస్క్ జారి నడుము ఒత్తుకుంటే వచ్చే తిమ్మిర్లు, కాళ్లనొప్పులు, తొడ వెనక భాగంలో తిమ్మిరి వంటి నొప్పులకు అల్ట్రాసౌండ్ మరియు Fluoroscopy సాయంతో Transforminal Selective Nerve Blocks



**డా॥ కృష్ణ చైతన్య**
**ప్రొఫెసర్ & హెచ్.ఒ.డి.**
Department of Anaesthesiology and Pain Medicine

*తరువాయి 2వ పేజీలో...*

2వ పేజీలో... పెయిన్ క్లినిక్ సేవలు / అధికారుల రక్తదానం
3వ పేజీలో... సీజనల్ వ్యాధులు
4వ పేజీలో... వరల్డ్ హార్ట్‌డే కథనం / వరల్డ్ ఫస్ట్‌ఎయిడ్ డే
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం / ఆరోగ్య దత్తత
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

1వ పేజీ తరువాయి

# "పెయిన్ క్లినిక్" సేవలతో నొప్పి నుండి ఉపశమనం


చేయబడును. ముఖ్యంగా ఈ సమస్య వ్యవసాయ కూలీలకు, ఎక్కువగా



కూర్చోని ఉండేవాళ్లకి, ఒంగి బరువు ఎత్తే వారికి ఈ నడుమునొప్పి మరియు కాళ్లల్లో నొప్పులు కనబడుతాయి. సాధారణంగా అయితే దీనికి శస్త్రచికిత్స చేస్తారు. అయితే ఈ Transforminal Selective Nerve Block తో శస్త్రచికిత్సని వాయిదా వేయవచ్చు. చాలా మందికి ఈ ఇంజక్షన్ తర్వాత శస్త్రచికిత్స అవసరం ఉండకపోవచ్చు.

**దీని ప్రత్యేకత :**

ఏ నరమైతే ఒత్తుకుంటుందో దానికి నేరుగా మందు



ఇవ్వబడుతుంది. దీని వలన ఆ నరము ఒత్తుకొనుట వలన ఏర్పడిన వాపు తగ్గి, నొప్పి తగ్గుతుంది. ఈ మందు ప్రభావం 6 నెలల నుంచి 2 సంవత్సరముల వరకూ పనిచేస్తుంది. దీని వలన సర్జరీ చేయించుకోవలసిన అవసరం ఉండదు. ఉదయం అడ్మిట్ అయితే సాయంత్రానికి డిశ్చార్జి కావచ్చు. మరుసటి రోజు నుండి వారి వారి పనులకు వెళ్లవచ్చు. బెడ్ రెస్ట్ అవసరం ఉండదు. మేము ఈ సంవత్సర కాలంలో 116 మందికి ఇంజక్షన్ ఇవ్వగా వారంతా నొప్పి నుంచి ఉపశమనం పొంది వారివారి పనులను చేసుకుంటున్నారు.

**మోకాళ్ల నొప్పి :**

మోకాలు నొప్పి సాధారణంగా 60ఏళ్ల పైబడిన వారిలో ఎక్కువగా ఉంటుంది. కార్పొరేట్ హాస్పిటల్స్‌కే పరిమితమైన PRP (Platelet Rich Plasma) Therapy మా




వద్ద అతి తక్కువ ఖర్చుకే చేస్తున్నాం. అది కూడా అల్ట్రాసౌండ్ పరికరంతో చాలా జాగ్రత్తగా జాయింట్‌లో ఇచ్చిన తరువాత నొప్పి తీవ్రత చాలా వరకు తగ్గి వారి దినచర్యలు చేసుకోవచ్చు.

**క్యాన్సర్ నొప్పులకు** : క్యాన్సర్‌తో తీవ్రమైన నొప్పితో బాధపడేవారికి Palliative Care అనగా వారి నొప్పి తగ్గించి, వారి జీవనశైలి మెరుగుపరిచే Nerve Blocks ఇవ్వడం జరుగుతుంది. ప్రేగు క్యాన్సర్, లివర్ క్యాన్సర్, పాంక్రియాస్, గాల్‌బ్లాడర్ క్యాన్సర్ రోగులకు ఈ అత్యాధునిక Coeliac Plexus Blocks ఇవ్వడం జరుగుతుంది.

**మా ప్రత్యేకత :**

వివిధ రకముల నొప్పులకు ఈ 'పెయిన్ క్లినిక్' నందు ప్రత్యేకంగా శిక్షణ పొంది, పెయిన్ ఫెలోషిప్ చేసిన డాక్టర్ల పర్యవేక్షణలో వివిధ రకాల నొప్పులకు అతి తక్కువ ఖర్చుతో న్యూరోసర్జరీ, ఆర్థోపెడిక్స్ విభాగాల సహకారంతో అత్యంత అధునాతన పరికరాల సహాయంతో చికిత్స అందించబడుతుంది.



**నరేంద్రమోడి గారి జన్మదినోత్సవం సందర్భంగా...**

## "రక్త దాన్ అమృత్ మహోత్సవ్"లో భాగంగా

# అధికారుల రక్తదానం



సెప్టెంబర్ 17వ తేది భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడి గారి జన్మదినోత్సవం సందర్భముగా "రక్తదాన్ అమృత్ మహోత్సవం"లో భాగంగా నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ నందు రక్తదాన కార్యక్రమం జరిగింది.


నారాయణ మెడికల్ కాలేజి డీన్ డా॥ ఎస్.పి రావు గారు, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గార్లు రక్తదానం చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నపిల్లల విభాగానికి చెందిన డా॥ టి. కేధర్‌నాథ్‌రెడ్డి, డా॥ చంద్రశేఖర్‌లు, వైద్య విద్యార్థులు డా॥ భరత్‌వ్యాస్, డా॥ శ్రేయ, డా॥ కావ్య, డా॥ శ్రీలేఖ, డా॥ దివ్యశ్రీ, డా॥ అనూషల ఆధ్వర్యంలో పలువురు



వైద్య విద్యార్థులు, నాన్ మెడికల్ సిబ్బంది రక్తదానం చేశారు. బ్లడ్‌బ్యాంక్ హెచ్‌ఓడి డా॥ యశోవర్ధన్, AGM Ch.భాస్కర్‌రెడ్డి, అడిషనల్ సూపరింటెండెంట్ డా॥ పి. ప్రతిమ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం యొక్క ఆవశ్యకతను వివరించారు.


# మామోగ్రామ్ పరీక్షలు ముందుగానే మంచిది

రొమ్ము క్యాన్సర్‌ను ఎంత త్వరగా గుర్తిస్తే అంత సమర్థంగా చికిత్స చేయొచ్చు. ఎక్కువ కాలం జీవించేలా చూడొచ్చు. రొమ్ము క్యాన్సర్ ఆనవాళ్లను ముందుగా గుర్తించటానికి మామోగ్రామ్ పరీక్షలు (స్క్రీనింగ్) ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిని ముందుగానే ఆరంభించటం మంచిదని యూనివర్సిటీ ఆఫ్ ఒటావా అధ్యయనం పేర్కొంటోంది. నలభైల్లో ఏటా మామోగ్రామ్ పరీక్షలు ఆరంభించిన ప్రాంతాల్లో తీవ్ర రొమ్ము క్యాన్సర్ తక్కువగా బయటపడుతున్నట్టు తేలింది. నలభైల్లో ఉన్న వారిలో 2, 3, 4 దశల రొమ్ము క్యాన్సర్... యాభైల్లో ఉన్నవారిలో 2, 3 దశల క్యాన్సర్ తక్కువగా బయటపడినట్టు పరిశోధకులు గుర్తించారు. అంటే ముందుగానే మామోగ్రామ్ పరీక్షలు




చేయటం వల్ల చిన్న వయసు వారిలోనే కాదు, పెద్ద వయసు వారిలోనూ మంచి ఫలితం కనిపిస్తోందన్నమాట. క్యాన్సర్ తీవ్ర దశలో బయటపడితే మరింత ఉధృతంగా చికిత్స చేయాల్సి ఉంటుంది. ఫలితమూ అంత మెరుగ్గా ఉండకపోవచ్చు. రొమ్ముక్యాన్సర్ ముప్పు సగటుగా ఉన్నవారికి 40 ఏళ్ల వయసులోనే మామోగ్రామ్ పరీక్షలు ఆరంభించాలంటూ అమెరికా నేషనల్ కాంప్రెహెన్సివ్ నెట్‌వర్క్ ఇటీవల మార్గదర్శకాలను సవరించింది. తాజా అధ్యయనాలు దీన్ని బలపరుస్తున్నాయి.

# కిడ్నీలో రాళ్లపై చిన్న చూపేల...!



చిన్న పరిమాణంలోని రాళ్లు కిడ్నీలో ఉన్నా పెద్దగా ఇబ్బంది కలిగించవు. కిడ్నీ రాళ్లను తొలగించేటప్పుడు శస్త్రచికిత్స నిపుణులు వీటిని అలాగే వదిలేస్తుంటారు. ఇలా చేయడం వల్ల ఐదేళ్లలో రాళ్లు తిరిగి ఏర్పడే అవకాశం ఎక్కువవుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ అధ్యయనం పేర్కొంటోంది. సాధారణంగా శస్త్రచికిత్స చేసేటప్పుడు 6 మి.మీ కన్నా చిన్న రాళ్లను ముట్టుకోరు. వీటిని నిశితంగా గమనిస్తుంటారు. ఎందుకంటే మూత్రమార్గంలోకి వస్తే ఇవి తేలికగా బయటకు వచ్చేస్తాయి. వీటికి చికిత్స చేయటం పై డాక్టర్లు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తుంటారు. రాళ్లు పెద్దగా లేకపోతే అంతగా పట్టించుకోరు. అయితే ఇలాంటి రాళ్లనూ తొలగిస్తే తిరిగి ఏర్పడే అవకాశం 82 శాతం వరకూ తగ్గుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. అందువల్ల పెద్ద రాళ్లతోపాటు చిన్న, ఇబ్బందులు కలిగించని కిడ్నీ రాళ్లను కూడా తొలగించటమే మేలని సూచిస్తున్నారు. ఇందుకు కాస్త ఎక్కువ సమయం పట్టినా, ఖర్చు ఎక్కువ అయినా మళ్లీ రాళ్లు ఏర్పడినప్పుడు చేసే చికిత్సతో పోలిస్తే తక్కువేనని గుర్తుచేస్తున్నారు.

**వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే సందర్భంగా...**

# ప్రథమ చికిత్సతోనే వ్యక్తి ప్రాణానికి రక్ష

**డా॥ బి. స్కంద గోపాలకృష్ణ, నారాయణ హాస్పిటల్**

అత్యవసర పరిస్థితుల్లో అస్వస్థతకు గురైన వారికి ప్రథమ చికిత్స అందించినట్లయితే



ప్రాణాలను కాపాడుకోవచ్చునని నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ వైద్యులు డాక్టర్ బి.స్కంద గోపాలకృష్ణ తెలిపారు. వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే సందర్భంగా జిల్లా యువజన సంక్షేమశాఖ, సెట్నెల్ మరియు పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో దర్గామిట్టలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల నందు ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సెట్నెల్ సీఈవో




డి.పుల్లయ్య ప్రారంభించి మాట్లాడుతూ ప్రథమ చికిత్స యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, క్లిష్ట పరిస్థితులలో ప్రాణాలు కాపాడుకోవడం ఎంతో కీలకం అని, కావునే దీని పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ వైద్యులు డా॥ బి. స్కంద గోపాలకృష్ణ మాట్లాడుతూ తీవ్ర అస్వస్థతకు గురైన వారిని గుర్తించి, ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం దగ్గర్లోని వైద్యశాలకు పంపించినట్లయితే వారి ప్రాణాలు కాపాడుకోవచ్చునని, ప్రథమ చికిత్సలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ఏఏ పరిస్థితులలో ప్రథమ చికిత్స అవసరమో ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులా..?

# ప్రకృతి మార్పుల్ని తట్టుకునేలా రోగనిరోధకశక్తి పెరిగేలా తయారవ్వాలి

- ఈ సీజన్‌లో తుమ్ములు, జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూజ్వరాలు వంటి వైరల్ ఇన్ఫెక్షన్‌లు వచ్చే అవకాశం ఉంది.
- దోమలు తెచ్చే ముప్పే ఈ డెంగీ జ్వరాలు.
- దోమ కుట్టిన 2 నుండి 7 రోజుల మధ్యలో డెంగీ లక్షణాలు కనపడవచ్చు





ఈ సీజన్లో జలుబు, దగ్గు వంటివి ప్రధానంగా వైరస్‌ల కారణంగా వచ్చే సమస్యలు. ఇవి చాలా వరకూ వాటంతటవే తగ్గిపోతాయి.. ఈ సమయంలో జలుబు, ముక్కు దిబ్బడ, ఒళ్లునొప్పులు వంటివి ఎక్కువగా ఉంటే అవి తగ్గేందుకు ఉపశమన ఔషధాలు తీసుకోవచ్చు. జ్వరం ఎక్కువగా ఉంటే తడిబట్టతో ఒళ్లు తుడుచుకోవడంతోపాటు ప్యారాసిట్‌మాల్ వంటి మాత్రలు వేసుకోవాలి. ముఖ్యంగా నీరు, ద్రవాహారం ఎక్కువగా తాగాలి. లంఖణం ఉండాల్సిన పనిలేదు. తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఏదైనా తీసుకోవచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించడం అవసరం.



డా॥ వి. మహేష్
అసోసియేట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసన్ విభాగం

## టైఫాయిడ్

టైఫాయిడ్ ప్రధానంగా కలుషిత ఆహారం, నీటి ద్వారా వ్యాపించే సమస్య. ఇది 'సాల్మోనెల్లా టైఫీ' అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుంది. ఈ బ్యాక్టీరియా మనుషుల్లోనే నివసిస్తుంది. టైఫాయిడ్ బారినపడినవారు, దాన్నుంచి కోలుకుంటున్నవారి రక్తం, పేగుల్లో ఇది ఉంటుంది. వారు మల విసర్జన చేసినప్పుడు ఇది బయటకు వస్తుంది.



ఈ సాల్మొనెల్లా టైఫి బ్యాక్టీరియాతో కలుషితమైన ఆహార పదార్థాలు, పానీయాలు తీసుకుంటే ఇతరులకు టైఫాయిడ్ జ్వరం వస్తుంది. మురుగునీటితో తాగునీరు కలుషితమయ్యే ప్రాంతాల్లో టైఫాయిడ్ అధికంగా కనిపిస్తుంది టైఫాయిడ్ నిర్ధారణ అయితే పూర్తి కోర్సు యాంటీబయాటిక్స్ తప్పకుండా వాడాలి. మధ్యలో మానేస్తే టైఫాయిడ్ తిరగబెడుతుంది. ఇతరులకు వ్యాపించే ప్రమాదమూ ఉంది.

**లక్షణాలు :** విడవకుండా జ్వరం రావటం, సాధారణంగా జ్వరం 103 నుంచి 104 డిగ్రీల వరకూ ఉంటుంది, కొద్దిగా వాంతులు, విరేచనాలు, ఆకలి మందగించడం, కడుపునొప్పి, ఒళ్లునొప్పులు, నీరసం

**రాకుండా ఉండాలంటే ? :** కలుషితమైన ఆహారం, నీటికి దూరంగా ఉండాలి, ఆహారం తీసుకునే ముందు, మలమూత్ర విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి, రోడ్ల పక్కన అమ్మే తినుబండారాలు, పానీయాల జోలికి వెళ్లకపోవడం మంచిది, అప్పుడే వండిన ఆహారాన్ని తినటం, కాచి చల్లార్చిన నీటిని తాగటం ఉత్తమం. టైఫాయిడ్ జ్వరం బారిన పడకుండా టీకాలు కూడా వేయించుకోవచ్చు.

### వర్షాకాలంలో ఏం జరుగుతుంది?

విజృంభించే వైరస్ : వాతావరణ ఉష్ణోగ్రతల్లో ఒక్కసారిగా వచ్చే మార్పుల కారణంగా కొన్ని రకాల వైరస్‌లు, సూక్ష్మక్రిములు విజృంభిస్తాయి, ఫలితంగా ఈ సమయంలో తుమ్ములు, జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూజ్వరాలు వంటి వైరల్ ఇన్ఫెక్షన్‌లు పెరిగే అవకాశం ఎక్కువ.

**నీరు కలుషితం :** వర్షాల కారణంగా మనం తాగే నీరూ కలుషితమవుతుంది. ఫలితంగా కడుపునొప్పి, వాంతులు, నీళ్ల విరేచనాలు, కామెర్లు, టైఫాయిడ్ జ్వరాలు వంటివి పెరుగుతాయి.

**దోమల సంత :** వర్షపునీరు నిల్వ ఉండి.... పరిసరాల్లో దోమల సంతతి అనూహ్యంగా పెరిగిపోతుంది. ఫలితంగా దోమకాటు మూలంగా వ్యాపించే డెంగీ, మలేరియా వంటి సమస్యలూ పెరుగుతాయి. అయితే వీటిపై అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తీసుకుంటే వీటన్నింటిని నివారించుకునే వీలుంది.

## డెంగీ

దోమలు తెచ్చే ముప్పు ఈ డెంగీ జ్వరాలు. అన్ని చోట్లా విపరీతమైన జనసాంద్రత, పారిశుధ్యలోపం, సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవటం, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత లోపించడం.... ఇవన్నీ డెంగీ ముప్పు తెచ్చిపెట్టే దోమ సంతతి పెరిగేందుకు అనువైన



పరిస్థితులే ఈ దోమ కాటు ద్వారా డెంగీ జ్వర కారకమైన ప్లావి వైరస్ వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలకు చాలా ప్రత్యేకతలున్నాయి. ఇవి ఎక్కువగా పగటిపూట కుడుతాయి. ఎక్కువగా కాళ్లు, చేతుల వంటి భాగాల మీద కుడుతాయి. ఇవి స్వచ్ఛమైన నీటిలో పెరుగుతాయి. ఈ దోమ కుట్టిన తర్వాత రెండు నుంచి ఏడు రోజుల మధ్యలో డెంగీ లక్షణాలు కనబడొచ్చు.


**లక్షణాలు :** అకస్మాత్తుగా వణుకుతో జ్వరం రావటం, 101 నుంచి 104 డిగ్రీల వరకు జ్వరం ఉండొచ్చు. తీవ్రమైన తలనొప్పి, ఒళ్లునొప్పుల తోపాటు కండరాలు, కీళ్లనొప్పులు ఎక్కువగా ఉంటాయి. ఒక్కోసారి వెలుతురు చూడటం కూడా కష్టం కావొచ్చు. బలహీనత, నోరు చేదు, ఆకలి మందగించడం, కొన్నిసార్లు వాంతులు కూడా అవుతాయి. కొంతమందిలో ఛాతి మీద, వీపు మీద ఎర్రటి చిన్న చిన్న మచ్చలు రావచ్చు. సాధారణంగా జ్వరం వారం పాటు ఉంటుంది. కొన్ని కేసుల్లో ఎక్కువ కాలం కూడా ఉండొచ్చు. కొంతమందిలో మొదటి రెండు రోజులు జ్వరం వచ్చి పూర్తిగా తగ్గి మళ్లీ వచ్చే అవకాశం ఉంది. రెండోసారి వచ్చినపుడు ఇది తీవ్రరూపం దాల్చే అవకాశాలు ఎక్కువ. డెంగీ తీవ్ర రూపమైన డెంగీ హెమరేజ్ ఫీవర్‌లో రక్తంలో ప్లేట్‌లెట్ కణాల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. శరీరం మీద రక్తపు మచ్చలు రావొచ్చు. కొంత మందిలో ముక్కు, పళ్లచిగుళ్ల నుంచి రక్తం కారొచ్చు. రక్తపు వాంతులు, నల్లని విరేచనాలు కూడా అవ్వొచ్చు. డెంగీ షాక్ సిండ్రోమ్‌లో... హెమరేజిక్ ఫీవర్‌లో కనిపించే లక్షణాలన్నీ ఉంటాయి. రోగి నాడి కొట్టుకోవడం, రక్తపోటు తగ్గిపోతుంది. ఒళ్లు చల్లబడటం, బాగా చెమట పట్టటం, అస్థిమితం, ఒక్కోసారి అపస్మారక స్థితిలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇవి తీవ్రమైన రకాలు కాబట్టి అసలు డెంగీ జ్వరం రాకుండా చూసుకోవడం అత్యుత్తమం.

**రాకుండా ఉండాలంటే ?**

పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా..... శుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు పెరగకుండా చూసుకోవాలి. ముఖ్యంగా పగటి పూట దోమల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలి. పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. పొడవు చేతుల చొక్కాలు, ప్యాంట్లు వేయటం మంచిది. క్లాసు రూముల్లో, ప్రయాణాల్లో దోమలు కుట్టకుండా చూసుకోవాలి.

## మలేరియా

ఒకప్పుడు మలేరియా అంటే తీవ్రమైన చలితో, ఎక్కువగా సాయంత్రంపూట వచ్చే జ్వరమని భావించేవారు కానీ క్రమేపి ఈ జ్వరం లక్షణాల్లో తేడాలు వస్తున్నాయి. ఈ మలేరియా.... ప్లాస్మోడియం జాతి సూక్ష్మ క్రిముల మూలంగా వస్తుంది. ఈ సూక్ష్మక్రిమి ఎనాఫిలస్ దోమ కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. ఈ సూక్ష్మ క్రిముల్లో నాలుగు రకాలున్నాయి. వీటిలో ప్లాస్మోడియం, ఫాల్సిఫారమ్ చాలా ప్రమాదకరమైంది. మలేరియా మరణాలకు చాలా వరకూ ఈ వైరస్




కారణమవుతుంది. దోమ కుట్టుడం ద్వారా రక్తంలోకి ప్రవేశించిన సూక్ష్మ క్రిములు కాలేయాన్ని చేరుకుంటాయి. అనంతరం కాలేయంలోని కణాల్లోకి చొచ్చుకెళ్లి సంతానాన్ని వృద్ధి చేస్తాయి. అక్కడ్నుంచి రక్తప్రసరణలో కలసి మలేరియా దాడి చేయడానికి దోహదం చేస్తాయి.

**లక్షణాలు :** తొలిదశలో తలనొప్పి, నీరసం, కండరాల నొప్పి, కడుపులో అసౌకర్యం వంటివి కనిపిస్తాయి. తర్వాత రోజు విడిచి రోజు జ్వరం వస్తూ పోతుంటుంది. చలితో వణకటం, దుప్పట్లు కప్పితే కొంతసేపటికే చెమటతో తడిసోయి ఒళ్లంతా చల్లబడుతుంది. అనీమియా, కొందరిలో ప్లీహం కాస్త పెద్దగా అవటం ఉంటుంది. సెరిబ్రల్ మలేరియా ప్రాణాంతకమైంది. ఇందులో నాడీ వ్యవస్థ తీవ్రంగా ప్రభావితమవుతుంది. కొన్ని సార్లు మూత్రపిండాల వైఫల్యం కూడా కనబడుతుంది.

**రాకుండా ఉండాలంటే :** చేతులు కాళ్లను కప్పి ఉండేలా దుస్తులను ధరించాలి. దోమల బారినపడకుండా చూసుకోవాలి, కిటికీలకు తప్పకుండా మెష్‌లను అమర్చుకోవాలి, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి, ఖాళీ పాత్రలు, వాడకుండా ఉన్న ఎయిర్ కూలర్ల వంటి వాటిలో నీరు లేకుండా చూసుకోవాలి, పరిసరాల్లోని ఖాళీ డ్రమ్ముల వంటి వాటిని బోర్లించాలి. టెంకాయ చిప్పలు, పాత టైర్లు వంటి వాటిని దూరంగా పారేయాలి. మలేరియా ప్రబలిన ప్రాంతాలకు వెళ్లాల్సివస్తే వైద్యుడిని సంప్రదించి యాంటీ మలేరియా మందులు వేసుకోవాలి. ఇలాంటి చోట్లకు గర్భిణులు వెళ్లకపోవడమే మంచిది.



## నీళ్ల విరేచనాలు

బ్యాక్టీరియా, వైరల్, పరాన్న జీవుల ఇన్‌ఫెక్షన్ల మూలంగా నీళ్ల విరేచనాలు (డయేరియా) వస్తాయి. రోజుకి మూడు అంతకన్నా ఎక్కువసార్లు నీళ్ల విరేచనాలు



అవుతుంటే డయేరియాగా భావించవచ్చు. సాధారణంగా ఇది రెండు మూడు రోజుల వరకూ ఉండి దానంతట అదే తగ్గిపోతుంది. అయితే దీంతో ఒంట్లో నీటి శాతం తగ్గిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వాంతులు విరేచనాలతో బాధపడే వారికి ఒంట్లో నీరు తగ్గకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. వాంతులు, విరేచనాలతో ఒంట్లో నీటితోపాటు ముఖ్యమైన లవణాలు కూడా బయటకు పోతాయి. వాటిని ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోతే 'డీహైడ్రేషన్' కు దారితీస్తుంది. ఇలాంటి సమయాల్లో కొందరికి సెలైన్ పెట్టాల్సిన అవసరం కూడా ఏర్పడుతుంది. అందువల్ల పరిస్థితి ముదరకుండా వాంతులు విరేచనాలు అవుతుంటే 'ఓఆర్ఎస్' ను అరగ్లాసు నీటిలో కలిపి తీసుకోవాలి. మరీ ఇబ్బందిగా ఉంటే వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవడం మంచిది.


## ప్రశంసలు... ప్రశంసలు...
## ఆందోళనను అధిగమించి ఆపరేషన్‌ను సక్సెస్ చేసి
# 4 నెలల చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స




డా॥ డి. శ్రీధర్
ప్రొఫెసర్ & హెచ్.ఒ.డి
యూరాలజి విభాగం


4 నెలల పిల్లవాడికి మూడు నెలల నుంచి జ్వరం వచ్చిపోతుందని, రెండు నెలల నుంచి ఆహారము (పాలు) సరిగా త్రాగడం లేదు అనే సమస్యలతో ఆ పిల్లవాడి తల్లి నారాయణ హాస్పిటల్‌లోని యూరాలజి విభాగంలోని డా॥ శ్రీధర్ గారి వద్దకు తీసుకొచ్చింది.

డా॥ శ్రీధర్ గారు ఆ పిల్లవానికి అవసరమైన రక్తపరీక్షలు, ఇతర పరీక్షలు CECT Abdomen, CT with Urogram మరియు Excretory Urography వంటి పరీక్షలు నిర్వహించారు. ఆ పిల్లవానికి పుట్టుకతోనే కుడి వైపు కిడ్నీ సాధారణంగాను, ఎడమవైపు కిడ్నీ వాపునకు గురై ఉండడం గమనించారు. మూత్రనాళముకు ఏర్పడిన అడ్డంకి వలన మూత్రము సరిగా బయటకు పోక ఎడమవైపు కిడ్నీకి ఇన్‌ఫెక్షన్ సోకినట్లు గుర్తించి, ఎడమవైపు కిడ్నీ కి నెఫ్రాష్టమి చేసి మూత్రము బయటకు వెళ్లేలా చేశారు. అప్పుడు బాబు వయసు 4 నెలలే కావడం, కిడ్నీకి ఇన్‌ఫెక్షన్ సోకి ఉండడంతో, మందులు సూచించి, మూడు నెలల తరువాత రమ్మని సలహా ఇచ్చి పంపారు. తిరిగి బాబును 7 నెలల వయస్సు ఉన్నప్పుడు హాస్పిటల్‌కు



తీసుకుని రావడం జరిగింది. అప్పుడు బాబు ఆరోగ్య పరిస్థితి ఆపరేషన్ చేసేందుకు అనువుగా ఉండడంతో డా॥ శ్రీధర్ గారు ఆ బాబు మూత్రనాళానికి ఏర్పడిన అడ్డంకిని తొలగించే ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. అలాగే ఎడమవైపు కిడ్నీకి చేసిన నెఫ్రాష్టమిని తొలగించారు. బాబు పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జి చేసి





ఇంటికి పంపారు.

ఈ సందర్భంగా డా॥ శ్రీధర్ గారు మాట్లాడుతూ పుట్టుకతోనే మూత్రనాళ సమస్య వలన బాబుకి ఈ అనారోగ్య సమస్య ఏర్పడిందని, అయితే నారాయణ హాస్పిటల్‌లో అత్యంత అధునాతన పరికరాలు, సదుపాయాలు ఉన్న కారణంగా నెలల బాలునికి కూడా విజయవంతంగా శస్త్రచికిత్సలు చేయగల్గుతున్నామని, నారాయణ హాస్పిటల్‌లోని యూరాలజి విభాగం నిపుణులైన వైద్యులతో ఎంతో పటిష్టంగా ఉందని, నెలల వయసు నుంచి వృద్ధుల వరకూ మూత్రనాళ మరియు మూత్రకోశ సమస్యలను అశ్రద్ధ చేయకుండా చికిత్సలందుకోవాలని తెలిపారు.

నెలల చిన్నారికి ఉన్న సమస్యకు చక్కని చికిత్స అందించిన డా॥ శ్రీధర్ మరియు వారి బృందాన్ని నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు అభినందించారు.

### ధన్యవాదాలు డాక్టర్ గారు...

బాబు తల్లి మాట్లాడుతూ, బాబు పుట్టినప్పటి నుంచి అనారోగ్యంతో ఉండడం, ఆహారం తీసుకోకపోవడం, జ్వరం రావడం వంటి సమస్యలతో బాబు ఏడుస్తుంటే.. మా కుటుంబం అంతా తల్లడిల్లిపోయాం. అయితే నారాయణ హాస్పిటల్‌లోని డా॥ శ్రీధర్ గారు మాకు ఎంతో ధైర్యం చెప్పి, మా బాబుకి ఆపరేషన్‌ను విజయవంతం చేసి, పూర్తి ఆరోగ్యంతో బాబుని మాకు ప్రసాదించారు. తల్లికి ఇంతకంటే సంతోషం ఏముంటుంది. అందుకే డా॥ శ్రీధర్ గారికి, నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## గుండె సమస్యలకు...
WORLD HEART DAY 29 SEPTEMBER
# వయస్సు ప్రధానం కాదు... నేటి జీవనశైలే కొంత కారణం
- నారాయణ గుండె వ్యాధి నిపుణులు






ప్రస్తుతం ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర కారణాలతో గుండె వ్యాధులు అధికమవుతున్నాయని ప్రపంచ గుండె వ్యాధుల దినోత్సవం సందర్భంగా నారాయణ హాస్పిటల్ కార్డియాలజి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుండె వ్యాధుల పై అవగాహన సదస్సులో పలువురు వైద్యులు సూచించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా॥ కె. తిలక్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గుండె వ్యాధులను ఎలా గుర్తించాలి, ఆహారపు అలవాట్లు గురించి, వ్యాయామం మరియు తీవ్రమైన ఒత్తిడి కారణంగా గుండె వ్యాధులు అనే అంశం పై మాట్లాడుతూ ప్రస్తుతం జీవనశైలి మార్పే అధిక శాతం గుండె వ్యాధి ప్రబలడానికి ప్రధాన కారణమని అన్నారు. జీవనశైలి మార్పులతో, సరైన ఆహారపు అలవాట్లు, 7గం॥లు తగ్గకుండా నిద్ర, ప్రతిరోజూ నడక, వ్యాయామం లేక యోగా వంటివి చేయడం ద్వారా గుండె వ్యాధులను చాలా వరకు అరికట్టవచ్చన్నారు. గతంలో 45సం॥లు పైబడిన వారు మాత్రమే గుండె వ్యాధిగ్రస్తులు అవుతుండగా ప్రస్తుతం అది 20-25 సంవత్సరాల వయస్సు వారికి కూడా గుండె వ్యాధులు వస్తున్నట్లు తెలిపారు. నేటి యువత ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలకు బానిసలు కావడం వలన కూడా గుండె వ్యాధులకు కారణమన్నారు. పై వివరాలన్నింటినీ వీడియో ప్రజంటేషన్ ద్వారా సదస్సుకు విచ్చేసిన వారికి తెలియజేశారు.

ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ & ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డా॥ ఎస్. రామ్‌కుమార్ గారు




మాట్లాడుతూ గుండె జబ్బులతోపాటు గుండె లయ యొక్క అసమానతలను సరిచేయడంలో ఆధునిక చికిత్సా విధానం ఎలక్ట్రోఫిజియాలజి నందు ప్రత్యేక నైపుణ్యత అందుకు అవసరమైన సౌకర్యాలు, సిబ్బందితో కూడిన ప్రత్యేక విభాగం మన ప్రాంతంలో ఒక్క నారాయణ హాస్పిటల్‌లో మాత్రమే అందుబాటులో ఉందన్నారు. పదేపదే గుండె దడ, తలతిరగడం, గుండెకు స్టంట్ వేయించుకున్న తరువాత గుండె పనితీరు తక్కువగా ఉన్నవారు నారాయణ కార్డియాలజి విభాగంలోని ఈ ఎలక్ట్రోఫిజియాలజి సేవలను పొందవచ్చన్నారు. గుండెకు పేస్‌మేకర్, డిఫిబ్రిలేటర్, ఐ.సి.డి వంటి పరికరాలను గుండెకు ఎలా అమర్చాలి, వాటి పనితీరు తదితర అంశాలను డా॥ ఎస్. రామ్ కుమార్ గారు వీడియో ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు.

### అక్టోబర్ 6వ తేది నుంచి ప్రత్యేక గుండె వైద్య శిబిరం :

అక్టోబరు 6వ తేది నుంచి నారాయణ హాస్పిటల్‌లో 10 రోజుల పాటు కార్డియాలజిస్ట్ సేవలు, ECG, 2D-Echo, బ్లడ్ షుగర్ వంటి పరీక్షలు ఉచితంగా అందించడమే కాకుండా వైద్యులు సూచించిన ఇతర పరీక్షలపై 50% రాయితీ కల్పిస్తున్నట్లు నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు తెలియజేశారు. గుండె వ్యాధిగ్రస్తులకు నైపుణ్యవంతమైన వైద్యసేవలు అందించడంలోనూ, డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య చికిత్సలు అందించడంలోనూ నారాయణ హాస్పిటల్ అగ్రగామిగా ఉందన్నారు. భారతదేశంలో మొట్టమొదటి FD-20 క్లారిటీ క్యాథలాబ్ ఒక్క నారాయణ హాస్పిటల్‌లో మాత్రమే అందుబాటులో కలదన్నారు. అంతే కాకుండా ఇంటర్వెన్షనల్ కార్డియాలజిలోనూ, ఎలక్ట్రోఫిజియాలజీ, చిన్నపిల్లలకు మరియు పెద్దలకు ఒపెన్ హార్ట్ సర్జరీలు (ఆన్ పంప్, ఆఫ్ పంప్) చేయగల సదుపాయం నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉందన్నారు. అంతేకాకుండా గుండెవ్యాధులను గుర్తించే సీటీ-యాంజియోగ్రామ్ మరియు డబుటమైన్ స్ట్రస్-ఎకో వంటి పరికరాలు నారాయణ కార్డియాలజి విభాగంలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ కార్డియోథొరాసిక్ సర్జన్ డా॥ టి.ఆర్ ద్వారకానాథ్, కార్డియాక్ అనస్థటిస్ట్ మరియు అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రావులపల్లి హరీష్, AGM Ch.భాస్కర్‌రెడ్డి, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సదస్సుకు విచ్చేసిన వారికి ఉచితంగా ECG, 2D-Echo పరీక్షలు నిర్వహించడం జరిగింది.

# కీళ్ళ నొప్పుల సమస్యలకు రాయితీతో కూడిన వైద్యం

కీళ్ల వ్యాధి సమస్యలను మొదట్లోనే గుర్తించి - ఆయా నొప్పులకు వెంటనే చికిత్సలందించగలిగితే, నొప్పుల బాధల నుండి బయటపడవచ్చునని నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సూపరింటెండెంట్ మాట్లాడుతూ కీళ్ల వ్యాధులు సంబంధిత సమస్యల నివారణ కోసం జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ల బృందం ఆధ్వర్యంలో అక్టోబర్ 12వ తేది నుండి 22వ తేది వరకు అవగాహన కల్పించడం, జాయింట్ రీప్లేస్‌మెంట్ కన్సల్టేషన్, డిజిటల్ ఎక్స్‌రే సేవలు ఉచితమని... వైద్యులు సూచించిన వారికి రూ॥1200/- విలువగల పరీక్షలు రూ॥499/-లకే పొందవచ్చునని, శస్త్రచికిత్సల ఫీజులో 25% రాయితీ ఉంటుందని, EHS కార్డుదారులకు చికిత్సలు ఉచితమని పేర్కొన్నారు.



ఈ సమావేశంలో పాల్గొన్న ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డా॥ బిజురవీంద్రన్ మాట్లాడుతూ ఆర్థరైటిస్ అంటే కీళ్లు మరియు ఎముకలు వాటి కణజాలానికి సంబంధించిన సమస్య అని, అందులో ముఖ్యమైనవి ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్పాండైల్ ఆర్థరైటిస్, గౌట్, పిల్లల్లో వచ్చే ఆర్థరైటిస్ ఇలా పలురకాలుగా ఉంటాయన్నారు. ప్రస్తుత ఆధునిక వైద్య విజ్ఞానంతో ఈ సమస్యలను అధిగమించేందుకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. పై సేవలన్నీ హాస్పిటల్‌లోని ఆర్థోపెడిక్స్ విభాగంలో పొందవచ్చునని మరిన్ని వివరాలకు 7331170063 నంబరును గానీ సంప్రదించవలెనని అన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణ హాస్పిటల్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్లు డా॥ కె.హరికృష్ణారెడ్డి, డా॥ అన్వేష్, డా॥ జాకీర్ హుస్సేన్, డా॥ విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఆర్. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్న - సమాధానం

# డయాలసిస్ అందులో రకాలు

**ప్ర : హోమ్ (పెరిటోనియల్) డయాలసిస్ అంటే ఏమిటి ?**

**జ :** డయాలసిస్ అన్నది రక్తం నుండి వ్యర్థాలు మరియు అదనపు నీటిని తొలగించు ఒక ప్రక్రియ. సాధారణంగా మూత్రపిండాల వైఫల్యం ఉన్న వ్యక్తులలో ఆ మూత్రపిండాల పనితీరుకు ఇది ఒక కృత్రిమ భర్తీగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఈ డయాలసిస్‌లు రెండు రకాలు అవి 1) హీమో డయాలసిస్ (హెచ్.డి), 2) పెరిటోనియల్ డయాలసిస్ (పి.డి) రెండూ కూడా రక్తం నుండి వ్యర్థ పదార్థాలు మరియు అదనపు నీటిని భిన్న మార్గాలలో తొలగించును. హెచ్.డి డయాలిసిస్ రకంలో రోగి యొక్క రక్తం ఒక డయాలసిస్ యంత్రం యొక్క రక్త అర ద్వారా పంప్ చేయబడి, దానిని సెమీపెర్మియబుల్ మెంబ్రేన్ కు బహిర్గతపరచబడును. ఈ విధంగా రక్తములోని వ్యర్థ పదార్థాలు మరియు అదనపు నీటి వడపోత చేయడాన్నే డయాలసిస్ అంటారు. పెరిటోనియల్ డయాలసిస్ అనేది శరీరంలోపల జరుగును. పెరిటోనియల్ మెంబ్రేన్ అనే ఒక సన్నని పొర పొత్తికడుపు పంక్తికి కట్టియుండును. ఈ పొర పొత్తి కడుపు కుహరము లోపల సరిపోవు అవయవాలను కూడా కప్పియుంచును మరియు అది సెమీపెర్మియబుల్‌గా (అర్థ ప్రవేశము) కూడా ఉండును. పెరిటోనియల్ డయాలసిస్ సమయంలో రక్తం వడపోయుటకు ఈ పొరను ఉపయోగించును. నీరు మరియు మిగులు వ్యర్థాలు, పెరిటోనియల్ పొర గుండా, పొత్తికడుపు కుహరంలోని డయలైసేట్‌లోని తరలిపోవును.



**ప్ర : ఇది ఎలా సంభవిస్తుంది ?**

**జ :** మొదట, కాథెటర్ అనే చిన్న పాటి మెత్తటి గొట్టం (ట్యూబ్) పొత్తికడుపు గోడ ద్వారా పెరిటోనియల్ కుహరంలోనికి శస్త్రచికిత్సతో ఉంచబడును. పొత్తి కడుపులోని ఈ శాశ్వత ట్యూబ్ ద్వారా ద్రవం ప్రవేశ పెట్టబడును మరియు రోజు అంతటా క్రమమైన మార్పిడులు ద్వారా బయటకు పంపబడును. ఉంచబడిన కాథెటర్ యొక్క రకాన్ని బట్టి ఈ శాశ్వత ప్రవేశం సాధారణంగా ప్రక్రియకు 10-14 రోజుల తర్వాత పెరిటోనియల్ డయాలసిస్ చికిత్సకు ఉపయోగించబడును. కాథెటర్ డయాలసిస్ ద్రావణాన్ని పెరిటోనియల్ కేవిటీలోకి ప్రవహించనిస్తుంది. అప్పుడు పెరిటోనియల్ కేవిటీ 2 నుంచి 3 లీటర్ల ద్రవంతో నింపబడుతుంది. ఇంత ద్రవాన్ని సాధారణంగా చాలా మంది వయోజనులు సులభంగా భరించగల్గుతారు. ఒకసారి డయాలసిస్ ద్రావణం పెరిటోనియల్ కేవిటీలోకి చేరుకున్నదంటే వ్యర్థ ఉత్పాదనలు రక్త ప్రవాహం నుంచి పెరిటోనియల్ పొర గుండా ప్రవహించి డయాలసిస్ ద్రావణంలోకి వెళుతాయి. అక్కడ నుంచి వ్యర్థ పదార్థాలు శరీరం నుంచి బయటకి తొలగించబడతాయి. దీనిని పెరిటోనియల్ డయాలసిస్ ఎక్చ్సేంజ్ యొక్క డ్వేల్ ఫేజ్ అంటారు. ఒక్కొక్కసారి కొద్ది గంటలపాటు ఉండవచ్చును. ఆ తరువాత వాడేయబడిన డయాలసిస్ సొల్యూషన్‌ని పెరిటోనియల్ కేవిటీ నుంచి బయటకు తీసివేసి, దాని బదులు తాజా సొల్యూషన్‌ని నింపుతారు. డయాలసిస్ సొల్యూషన్‌ని బయటకి ప్రవహింపజేసి, దాని బదులు తాజా సొల్యూషన్‌ని నింపడాన్ని ఒక ఎక్చ్సేంజ్ (మార్పిడి) లేదా సైకిల్ అంటారు. రోజుకి ఎన్ని సైకిల్స్ అవసరం అవుతాయన్నది ఎంచుకొన్న పి.డి రకం మరియు చికిత్సా ప్రణాళిక పైన ఆధారపడి ఉంటుంది.

**ప్ర : మూత్రపిండం పాడైనప్పుడు దానికి పి.డి ఒక చికిత్సా?**

**జ :** ఏ డయాలసిస్ రూపం కూడా మూత్రపిండ వైఫల్యానికి (కిడ్నీ ఫెయిల్యూర్) చికిత్స కాదు. అయితే గత 30 ఏళ్లల్లోను వైద్య చికిత్సా రంగంలోని ముందంజల వల్ల డాక్టర్లు కొన్ని సామాన్య మూత్రపిండ పనులను నకలు (డూప్లికేట్) చేయడానికి వీలు అయింది. పి.డి ఈ పురోగతులలో ఒకటి.




**డా॥ కొల్లా ప్రవీణ్ కుమార్**
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
నెఫ్రాలజి విభాగం

**ప్ర : పెరిటోనియల్ డయాలసిస్ రకాలు ఏవి ?**

**జ :** రెండు రకాలు ఉన్నవి అవి కంటిన్యూస్ ఏంబ్యులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (CAPD), ఆటోమేటెడ్ పెరిటోనియల్ డయాలసిస్ (APD)

**ప్ర : కంటిన్యూస్ ఏంబ్యులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (CAPD) అంటే ఏమిటి ?**

**జ :** చికిత్స చేస్తున్న మూత్రపిండ చికిత్సా నిపుణుడు సిఫార్సు చేసిన ప్రకారం రోజుకి అనేక ఎక్చ్సేంజ్‌లు. ఒక ప్రక్రియ ద్వారా సీఏపీడి పనిచేయును ప్రారంభానికి ఒక కాథెటర్ యొక్క ఒక మొన పొత్తి కడుపులోను మరియు మరియొకటి చర్మం నుండి ముందుకు చొచ్చుకుని వచ్చునట్లు శస్త్రచికిత్సతో దూర్చబడును. మీ పి.డి కాథెటర్ అటు పిదప ఒక ట్యూబింగ్ సెట్టుతో జత చేర్చబడును. మునపటి మార్పిడి నుండి ఉదరములో ఉండే ద్రావణం, మొదట పెరిటోనియల్ కుహరం నుండి ముందుగా జత చేర్చబడిన ఒక సంచిలోనికి బయట కారిపోనీయవలెను. మీ పెరిటోనియల్ కావిటీ (కుహరం) నుండి ఆ ద్రవం పూర్తిగా కారిపోయిన తర్వాత తాజా డయాలసిస్ ద్రావణం సూచించిన పరిమాణపు తాజా ద్రవంతో పెరిటోనియల్ కావిటీని నింపుతూ కాథెటర్ ద్వారా ప్రవహించును. ఈ మొత్తం పరిమాణం డ్వేల్ అని సూచించబడుతుంది. అలానే ఆ ద్రవం డయలైసేట్ అని సూచించబడును. అప్పుడు బ్యాగ్‌లను ట్యూబింగ్ సెట్‌ని ఊడదీసి పారవేస్తారు. డ్వెల్ సమయంలో ద్రవం పెరిటోనియల్ కేవిటీలో ఉండిపోయిన సమయంలో వాస్తవమైన డయాలసిస్ లేదా వ్యర్థపదార్థాలు, ఫ్లూయిడ్ వడపోత పని జరుగుతుంది. ఇప్పుడు మీరు మీ రోజూ వారి కార్యకలాపాలను హాయిగా జరుపుకుంటూ అనందించవచ్చును. మరో పక్క మీ పెరిటోనియల్ కావిటీలో డయాలసిస్ జరుగుతూ ఉంటుంది. ప్రతి మార్పిడికి దాదాపు 30-40 నిమిషాలకు కొనసాగును మరియు రోజుకు చేయబడు మార్పిడి సంఖ్యను బట్టి, ప్రతి 4-6 గంటలకు చేయబడును. మీరు మీ ఇష్టానుసారంగా ఇంట్లో, పని ప్రదేశంలో, లేదా హాలిడేకి వెళ్లినపుడు జరుపుకొనే స్వేచ్ఛ లభిస్తుంది. కాబట్టి మీరు డయాలసిస్ ప్రారంభించడానికి ముందు ఏ విధంగా పని ప్రదేశంలో స్కూలు, ప్రయాణం, హాబీలు ఇతర కార్యకలాపాలతో జీవితాన్ని ఆనందించారో అదేవిధంగా ఆనిందిస్తూ ఉండవచ్చును.



**ప్ర : ఆహారం మాట ఏమిటి ? ఏమైనా మార్గదర్శకాలున్నాయా ?**

**జ :** అవును, మీరు ఏమితింటున్నారో చూసుకోవాలి. కాని అన్ని రకాల డయాలసిస్ కూడా తిండిని కొంతవరకు పరిమితం చేస్తుంది. పి.డి. వల్ల మీరు ఏది తినవచ్చునన్న విషయంలో మరింత స్వేచ్ఛ వుంటుంది. ప్రొటీన్, నీరు, పొటాషియం వంటివి మరింతగా తీసుకోవచ్చు. తగినంత ప్రొటీన్‌తో సరితూగే ఆహారం తినడం మంచిది. మీకు చికిత్స చేస్తున్న నెఫ్రాలజిస్ట్ డయాలసిస్ కాలంలో మీ ఆహార పద్ధతులలో, ఆహారపు అలవాట్లలో మార్పులు సూచిస్తారు.



## నారాయణ మెడికల్ కళాశాల నేతృత్వంలో

# కుటుంబ ఆరోగ్య దత్తత కార్యక్రమం






నేషనల్ మెడికల్ కమిషన్ (NMC) వారి దిశానిర్దేశంతో కుటుంబ ఆరోగ్య దత్తత కార్యక్రమాన్ని నారాయణ మెడికల్ కళాశాలలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు గ్రామంలో సెప్టెంబర్ 24వతేదిన లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.

ఈ కుటుంబ ఆరోగ్య దత్తత కార్యక్రమం అనగా ప్రతి 10 కుటుంబాలకు ఒక వైద్య విద్యార్థి స్వయంగా వారి వద్దకు వెళ్లి, వారికి రక్తపోటు, మధుమేహం పరీక్షలు జరిపించి, వారి యొక్క ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామాల గురించి మరియు శారీరక శుభ్రత తదితర అంశాలను సుమారుగా 100 రోజులపాటు క్రమం తప్పకుండా పర్యవేక్షించి వారికి పూర్తి ఆరోగ్య రక్షణ కల్పించే విధంగా మరియు ఆరోగ్య అవగాహన కలిగే విధంగా చేయడమే ఈ కుటుంబ ఆరోగ్య దత్తత కార్యక్రమ లక్ష్యం. ఇందులో భాగంగా శనివారం సెప్టెంబరు 24వ తేదిన తోటపల్లి గూడూరు గ్రామంలో ఉన్న నారాయణ గ్రామీణ వైద్యశాలలో 20 మందికి పైగా వివిధ విభాగాలకు చెందిన స్పెలిస్టు డాక్టర్లు మరియు 60 మంది వైద్య విద్యార్థులు, 60 మంది నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్‌టెక్నీషియన్లు తదితరులు పాల్గొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలతోపాటు మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. 500 కుటుంబాలకు చెందిన స్త్రీ పురుషులు ఈ శిబిరంలో పాల్గొని సేవలు పొందారు.



ఈ శిబిరాన్ని నారాయణ మెడికల్ కళాశాల డీన్ డా॥ ఎస్.పి రావ్ గారు, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బి. హరిప్రసాద్ రెడ్డి గారు, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్‌లు డా॥ సుప్రజ, డా॥ మంజుప్రభ గార్లు, ఈ కార్యక్రమ కో-ఆర్డినేటర్ డా॥ కుమార్ గార్లు ప్రారంభించారు.

గుండె సమస్య పెద్దదే కావొచ్చు
మా దృష్టిలో స్వల్పమే....!!
ఎటువంటి గుండె సమస్యలకైనా
అత్యుత్తమ చికిత్సలు అందించగలం...

NARAYANA SPECIALITY HOSPITAL



సాధారణ గుండె వ్యాధులు, రక్త నాళాల సమస్యలు, గుండె కవాటాల సమస్యలు, గుండె రంధ్రాలు పూరించడం వంటి సమస్యలకు సేవలందించడమే కాకుండా... గుండె లయను క్రమబద్ధీకరించడం (పేస్‌మేకర్ అమర్చడం, డిఫిబ్రిలేటర్, ఐసిడి) బీటింగ్ హార్ట్ సర్జరీలు, చిన్నపిల్లల గుండె వ్యాధుల శస్త్రచికిత్సలు, ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు వంటివి చేయగలిగిన ప్రావీణ్యం గల కార్డియాక్ వైద్య బృందం మా నారాయణ హాస్పిటల్ కార్డియాక్ సైన్సెస్ విభాగానికి అదనపు బలం.



**డా॥ టి.ఆర్ ద్వారకానాథ్**
MBBS, MS, DNB (Gen. Surg.) DNB (CT Surg.)
కార్డియోథొరాసిక్ సర్జన్

**డా॥ ఎస్. రామ్‌కుమార్**
MD, DNB, CCDS, PDF (Cardiac EP)
ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ & ఎలక్ట్రోఫిజియాలజిస్ట్

**డా॥ కె. తిలక్ కుమార్ రెడ్డి**
MD. DM. (Cardiology)
ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్

**డా॥ హరీష్ రావులపల్లి**
MD. DM. (Cardiac Anesthesia)
కార్డియాక్ అనస్థటిస్ట్

**Dept. of Cardiac Sciences, Narayana Speciality Hospital**
Chinthareddypalem, Nellore. Ph: 9640100555/7331170063.

## వ్యవస్థను మరింత "బలోపేతం" చేసుకుంటూ... విలువైన వైద్యసేవలు - విస్తృతంగా అందిస్తూ...

ఆరోగ్య పరిరక్షణలో భాగంగా... విలువైన వైద్యసేవలను సకాలంలో మరింత విస్తృతం చేయాలనే సంకల్పం... వ్యాధి తీవ్రతను తగ్గించి, పేషెంట్లలో భరోసా నింపుతున్న మా వైద్యుల బృందం ఇప్పుడు మరింత పరిపుష్టమైంది

విలువలతో కూడిన వైద్యం... విలువైన వైద్యం... నారాయణ నైజం..

### CARDIAC SCIENCES



**Dr. T.R. Dwarakanath**
MS, DNB(Gen. Surg), DNB (CT Surg.)
Sr. Consultant
Cardiothoracic Surgery

**Dr. S. Ram Kumar**
MD (Internal Medicine),
DNB (Cardiology), CCDS, PDF (Cardiac EP)
Interventional Cardiologist & Electro Physiologist

**Dr. K. Tilak Kumar Reddy**
MD., DM.,(Cardiology)
Interventional Cardiologist

**Dr. Harish Ravulapalli**
MD., DM.,(Cardiac Anesthesia)
Cardiac Anesthetist

### GASTROENTEROLOGY

**Dr. V. Dwarakanath Reddy**
M.S.,(General Surgery), DNB(Surgical Gastro)
Sr. Consultant
Surgical Gastroenterology

### NEURO SCIENCES



**Dr. N.S. Sampath Kumar**
DNB(Paediatrics)DM(Neurology)
FRCP( Glasgow) FEAN; FIMSA
Professor & HOD Dept of Neurology


**Dr. G. Vidya Sagar**
M.S., M.Ch. (Neuro Surgery)
Endoscopic Neuro Surgeon

**Dr. N.A. Sai Kiran**
M.Ch. (Neuro Surgery-AIIMS)
Sr. Consultant
Neuro Surgery

### ENDOCRINOLOGY

**Dr. T. Sunanda**
MD, DM (Endocrinology)
Professor, Endocrinology

### NEPHRO & URO SCIENCES



**Dr. K. Praveen Kumar**
MD;DM;FASN;FRCP
Senior Nephrologist &
Transplant Physician, Nephrology

**Dr. S. Raghavendra**
DM(Nephrology)
Associate Professor
Nephrology

**Dr. D. Sridhar**
M.S. (General Surgery),
M.Ch., (Urology) F.M.A.S
Urologist & Andrologist, Urology

**Dr. M. Lakshmi Ramesh**
MS, M.Ch.(Osmania),
Ex.SR Osmania Medical College, Hyd.
Ex. Senior Resident, Surgical Oncology, MNJIO & RCC, Hyd.
Consultant Urologist

### PLASTIC SURGERY

**Dr. C.V. Akhila Priya**
M.S.,M.Ch.,(Plastic Surgery)
Consultant plastic &
Reconstructive surgeon

అపాయింట్‌మెంట్ కొరకు 9640100555

నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాలెం, నెల్లూరు.

పూర్తి వివరాలకు సంప్రదించండి : ఫోన్: 73311 70054, 73311 70064

## NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

# నారాయణ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాలెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111



ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

## హాస్పిటల్‌లోని విభాగాలు

### సూపర్ స్పెషాలిటీలు

- గుండె సంబంధిత వ్యాధుల విభాగం
- గుండె శస్త్రచికిత్సల విభాగం
- మెదడు నరాల చికిత్సల విభాగం
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
- కిడ్నీ వ్యాధుల విభాగం
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
- ఎండో క్రైనాలజి విభాగం
- ఉదరకోశ వ్యాధుల విభాగం
- ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
- ప్లాస్టిక్ సర్జరి విభాగం
- నియోనెటాలజి విభాగం

### స్పెషాలిటీలు

- జనరల్ మెడిసిన్ విభాగం
- జనరల్ సర్జరీ విభాగం
- కీళ్ళు, ఎముకల విభాగం
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
- చిన్నపిల్లల వ్యాధుల విభాగం
- కంటి వ్యాధుల విభాగం
- శ్వాసకోశవ్యాధుల విభాగం
- చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
- చర్మవ్యాధుల విభాగం
- మానసిక వ్యాధుల విభాగం
- దంత వ్యాధుల విభాగం
- రేడియాలజి విభాగం
- అనస్థీషియా విభాగం



పడకలు : 1,668 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 25
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు